క్లుప్తంగా

ఎస్సై ఔదార్యం..



స్టేషన్‌ఘన్‌పూర్ : గతంలో స్థానిక ఎస్సైగా పని చేసి ప్రస్తుతం కొడకండ్లలో విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్ ఔదార్యం చాటుకున్నారు. మతిస్థిమితం లేని యువతిని ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌కు తరలించారు. వివరాలిలా.. మతిస్థిమితం లేని ఓ యువతి మండలంలోని ఇప్పగూడెంలో భిక్షాటన చేస్తూ తిరుగుతోంది. ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆమె దీనావస్థను గుర్తించి ఫౌండేషన్ బాధ్యుడైన శ్రీనివాసరావుకు సమాచారం అందించి అప్పగించారు. మహిళ త్వరగా కోలుకునేలా చొరవ తీసుకోవాలని శ్రీనివాసరావుకు ఎస్సై శ్రావణ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో ఇప్పగూడెం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మందపురం ఎల్లాగౌడ్, జీఎంపీఎస్ మండల కార్యదర్శి మేదరబోయిన కరుణాకర్, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్, కొడెపాక యాకయ్య పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం



లింగాలఘణపురం: ఈ నెల 20న మండలంలోని నవాబుపేటలో సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును శనివారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని గౌడ ఐక్య సాధన సమితి జిల్లా అధ్యక్షుడు బూడిద నర్సయ్య తెలిపారు. ఆహ్వానపత్రం అందించిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షుడు భిక్షపతి ఉన్నారు.

ఉత్తమ్‌ను కలిసిన జిల్లా నాయకులు



జనగామ: అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా నియమితులైన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని జనగామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండి అన్వర్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ హైదరాబాద్‌లో శనివారం మర్యాద పూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర అధికార ప్రతినిధిగా తండా కృష్ణ



లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేటకు చెందిన తండా కృష్ణను గౌడ ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాసుగౌడ్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు నర్సింహ్ములు, జనగామ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



జనగామ: జిల్లా కేంద్రంలోని రాజేశ్వరి సేవా సదన్ అనాథ వృద్ధాశ్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, యువజన నాయకులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



దేవరుప్పుల: మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన ఝాన్సీకి పురిటి నొప్పులు రావడంతో ప్రసవం కోసం అంబులెన్స్‌లో జనగామకు తరలిస్తుండగా సాధారణ కాన్పు జరిగి శిశువు జన్మించారు. సమాచారం ఇవ్వగానే సకాలంలో వచ్చి పండంటి బిడ్డను సాధారణకాన్పులో జన్మించేలా సేవందించిన అంబులెన్స్ ఈఎంటీ బిల్లా రాజు, తల్లి పైలట్ శ్రీనివాస్‌లను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రజాకవి కాళోజీకి ఘన నివాళి



జనగామ రూరల్: జిల్లా గ్రంథాలయంలో..



కవులు, కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్: ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని పలు విద్యాసంస్థల్లో, గ్రంథాలయంలో, శామీర్‌పేటలోని కాళోజీ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మేకల కళింగరాజు మాట్లాడుతూ పుట్టుక నీది చావునీది.. బతుకంతా దేశానిది అని తన రచనల ద్వారా ప్రజాచైతన్యం కల్పించిన గొప్ప కవి కాళోజీ అని కొనియాడారు.

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో శనివారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సెనెర్జియా గ్రూపు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి గ్రూప్ చైర్మన్ జీడి జాన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. సభ్యులు జీవకిరణ్, ప్రణయ్, తరుణ్, రాహుల్ పాల్గొన్నారు.



జనగామ రూరల్: కాళోజీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మేకల కళింగరాజు



జనగామ రూరల్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



చిల్పూరు: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జాన్

వైభవంగా బలిపీఠం, గోపురం ప్రతిష్ఠాపన



రఘునాథపల్లి: ప్రతిష్ఠాపనలో భక్తులు, గ్రామస్తులు



బచ్చన్నపేట: విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు



బచ్చన్నపేట: పూజలో కూర్చున్న గ్రామస్తులు

రఘునాథపల్లి: మండలంలోని మండలగూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మగుడిలో నైవేద్య నివేదన కోసం శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో బలిపీఠం ప్రతిష్ఠాపన చేశారు. పోచమ్మ దేవత ఆలయ గోపురాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణాలతో లోకార్పాణం చేసి కలశ స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీఎస్ ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్ గాదె సంపత్‌కుమార్–మాధవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్‌ను గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉత్తెపు ఉమారాణి, సత్యనారాయణ, పుప్పాల వేణు కుమార్, గాదె సుదర్శనం, తాల్లపల్లి భాస్కర్, నీల కృష్ణమూర్తి, రమేష్, నరేష్, వేణుకుమార్, కృష్ణ పాల్గొన్నారు.

కనులపండువగా విగ్రహాల ప్రతిష్ఠ

బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్లలో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ కనులపండువగా జరుగుతుంది. మూడు రోజుల నిర్వహించే ప్రతిష్ఠాపన శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పోచమ్మ, ముత్యాలమ్మ, ఎర్ర పోచమ్మ దేవతల విగ్రహాలను గ్రామంలో ఊరేగించి నూతనంగా నిర్మించిన ఆలయాల్లో ప్రతిష్ఠించారు. పండితులు పాండురంగ శాస్త్రి, సుబ్రమణ్యస్వామి శాస్త్రిల ఆధ్వర్యంలో పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండి. ఖలీల్‌ఆజామ్, ఎంపీటీసీ గుర్రాల లలితనర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

జఫర్‌గఢ్: రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పార్టీ బృందంతో కలసి ఆయన శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు పట్టపూరి సదయ్యగౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రేవూరి రమేష్, నాయకులు ఎండి అబీబ్‌ఖాన్, మామిడి శీనయ్య పాల్గొన్నారు.

పోచంపల్లికి టికెట్ రావాలని మేడారంలో పూజలు



బచ్చన్నపేట: ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ రావాలని మండలంలోని నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గొల్లపల్లి ఆంజనేయులు గౌడ్ మేడారంలో శనివారం ప్రత్యేక పూజలను చేశారు.ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

రాజయ్యకు మద్దతుగా మహిళల సమావేశం



జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బీ ఫారం ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు డివిజన్ కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే రాజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు మాట్లాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజయ్యకే బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయ కుట్రలు చేస్తున్నారని, కుట్రలను చేధిస్తామని, అవసరమైతే కేటీఆర్, కేసీఆర్ వద్దకు వెళ్తామని ఉద్వేగంగా తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. 2014 నుంచి నేటి వరకు కేసీఆర్ చెప్పినట్టు పనిచేస్తున్నానని, తనను కాదని మరొకరి పేరు బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ప్రకటించడాన్ని నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఇదిలా ఉండగా.. డబుల్‌బెడ్రూం ఇళ్ల పంపిణీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలు పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే రాజయ్య అనుచరులు గ్రామాల నుంచి మహిళలను క్యాంపు కార్యాలయానికి తరలించారు. తీరా వచ్చాక ప్రొసీడింగ్స్ పంపిణీ లేకపోవడం, కేవలం రాజయ్యకు మద్దతుగా బీఆర్‌ఎస్ మహిళా నాయకుల సమావేశమని తెలియడంతో పలువురు మహిళలు నిరుత్సాహపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఫాతిమామేరి, ఘన్‌పూర్ ఎంపీపీ రేఖ, ఉడుగుల భాగ్యలక్ష్మి, మడ్లపల్లి సునీత, బొల్లు లక్ష్మి, నీలం సుజాత, నాగపురి పావని, జుబేదా, మౌనిక పాల్గొన్నారు.

'క్లబ్'ను ఆదర్శంగా నిలుపుతాం..



కొడకండ్ల: ఇటీవల నూతనంగా ఏర్పడిన కొడకండ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి లయన్స్‌క్లబ్‌ను ఆదర్శంగా నిలుపుతామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పేరం రాము, దోర్నం ప్రభాకర్ అన్నారు. కంటి పరీక్షల శిబిరంలో అర్హులుగా గుర్తించిన వారిలో శనివారం 22 మందిని కంటి ఆపరేషన్‌ల కోసం కాజీపేటలోని సుస్మిత ఆస్పత్రికి తీసుకెళ్లారు. లయన్స్‌క్లబ్ కోశాధికారి గాజుల రాములు, ప్రతినిధులు దామెర రమేష్, ప్రసన్నకుమార్, మోడపల్లి సోమన్న, నేతి కొండయ్య పాల్గొన్నారు.

బీజేపీ టికెట్ కోసం ఆశావహుల దరఖాస్తు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బేజాటి బీరప్ప

బీజేపీ అసెంబ్లీ టికెట్ కోసం జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి ఆశావహులు శనివారం హైదరాబాద్ వెళ్లి దరఖాస్తు చేసుకున్నారు.

జనగామ బీజేపీ టికెట్ కోసం హైదరాబాద్ వెళ్లిన బీరప్ప

జనగామ: జనగామ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప శనివారం హైదరాబాద్ వెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షులు వారనాసి పవన్‌శర్మ, గుజ్జుల నారాయణ, శానబోయిన మహిపాల్, గండి నాగరాజు, అనిల్ గౌడ్, పెద్దోజు జగదీష్, కాసుల శ్రీ నివాస్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఆర్టీసీ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి హైదరాబాద్‌కు ర్యాలీగా బయలు దేరారు. పార్టీ బీజేపీ టికెట్ ఆశిస్తూ బీరప్ప దరఖాస్తు చేసుకున్నారు.

ఓయూ జేఏసీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి..

జనగామ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం ఓయూ జేఏసీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కీలక పాత్ర పోషించిన బీసీ విద్యార్థి నేత, జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామానికి చెందిన మద్దెల సంతోష్ ముదిరాజ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గంలో 45 వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ టీంలో కీలక సభ్యుడిగా పని చేస్తున్నామన్నారు.

జనగామ టికెట్‌కు దరఖాస్తు

దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర సాధన పేరిట అధికారంలోకి వచ్చి కేసీఆర్ కుటుంబపాలన కోసం కొనసాగిస్తున్న అప్రజాస్వామికంగా పాలనకు ప్రజలు స్వస్తి పసుకుదామనీ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పాలకుర్తి అసెంబ్లీ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు.

పాలకుర్తి టికెట్‌కు..

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిత్వం కోసం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో అన్నావజ్జుల సూర్యప్రకాశ్ దరఖాస్తు చేసుకొన్నాడు. విద్యార్థి దశ నుండే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరిన ఆయన కేంద్ర ప్రభుత్వంచే నామినేటెడ్ పోస్టులు నిర్వర్తించడమే కాకుండా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మణ సామాజిక వర్గానికి చెందిన తనకు పాలకుర్తి నియోజకవర్గంలో సత్సంబంధాలు ఉన్నందున పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తుందనే విశ్వాసం ఉందని ఆయన తెలిపారు.

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు..

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజవర్గం బీజేపీ అభ్యర్థిత్వం కోసం జనగామ కు చెందిన బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోత్ రాంకోటి నాయక్ హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాయలంలో దరఖాస్తు చేసుకున్నారు. 40 వేల గిరిజన ఓటు బ్యాంకు కలిగిన పాలకుర్తి నియోజకవర్గం నుంచి గిరిజనుడైన తనకు బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులను కోరారు.

స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌కు..

కాజీపేట అర్బన్: బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్‌ను తనకు కేటాయించాలని 31వ డివిజన్ న్యూశాయంపేటకు చెందిన రామిండ్ల బాబురావు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన తను బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. తనకు స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్ కేటాయిస్తే బీజేపీ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వరంగల్ పశ్చిమ టికెట్‌కు..

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తుల నమోదు కేంద్రంలో వరంగల్ పశ్చిమ టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కొడకండ్ల: అవగాహన కల్పిస్తున్న సునీత

కొడకండ్ల: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంతో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ గోనె సునీత సూచించారు. శనివారం మండలంలోని సుతారిగడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా గర్భిణీ, బాలింతలు, పిల్లలకు పోషకాహారంపై అవగాణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం బాకి చైతన్య, ఆశ కార్యకర్త అనీత తదితరులు పాల్గొన్నారు.

పోషణ వారోత్సవాల ర్యాలీ

జఫర్‌గఢ్: పోషక వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని హిమ్మత్‌నగర్‌లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాల ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికాయల అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమెట్టెల అందజేత



పుస్తెమెట్టెలు అందజేస్తున్న చల్ల శ్రీనివాస్‌రెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని పడమటికేశ్వాపూర్ శివారు గ్రామమైన జెయాలకు చెందిన సుండు లక్ష్మి, కనుకయ్య దంపతుల కూతురు నైలుష వివాహానికి రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి పుస్తెమెట్టెలను, ఆర్థిక సాయం అందజేశారు. రాజుపేట గోపాల్, ప్రశాంత్, శివ, రాజేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

నిరుపేద యువతికి..



దేవరుప్పుల: పెద్దమడూరులో..

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులో బీఆర్‌ఎస్ యువజన జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో నేలపోగులకు చెందిన యువతి గుగ్గిళ్ల శ్రీలత తల్లి శోభకు పుస్తెమెట్టెలను అందజేశారు. గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మగ్దుంతండాలో పోలీస్ కళా ప్రదర్శన



మాట్లాడుతున్న ఎస్సై మహేందర్

జఫర్‌గఢ్: వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం వారి ఆధ్వర్యంలో మండలంలోని మగ్దుంతండాలో పలు అంశాలపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదర్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ లక్ష్మి స్వామినాయ్, కళాబృందం ఇన్‌చార్జ్ ఉమెన్, నాగమణి పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం



కోనేరు వద్ద భక్తుల సందడి

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో పడమర కొండపై వెలసిన లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో స్వామివారి కొండ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఏటా శ్రావణమాసంలో లక్ష్మీనర్సింహస్వామి జాతర జరుగుతుంది. ఈ ఏడాది కూడా జాతర ప్రారంభం కావడంతో భక్తులు ప్రతీ సోమ, శనివారాల్లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామి వారికి మొక్కులు సమర్పిస్తున్నారు. కాగా, కొండ దిగువన ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద భక్తులకు మండల ఆర్యవైశ్య సంఘం భోజన సదుపాయాన్ని కల్పించారు.

డీడీలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

చిల్పూరు: ఎమ్మెల్యేల జోక్యం లేకుండా డీడీలు కట్టిన వారందరికి గొర్రెలు పంపిణీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు బొల్ల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం మండల కార్యదర్శి ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో విడత గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని, గొర్రెలు, మేకల పెంపకం దారుల సొసైటీ ఎన్నికలు త్వరలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈనెల 11న తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. అయిలయ్య, వడి కుమార్, ఆసరగొండ రవి, దండిగ లింగయ్య, సూర్ణ అశోక్, దోకి మహేష్, లింగయ్య పాల్గొన్నారు.

వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



జర్నలిస్టులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, క్లబ్ బాధ్యులు

జనగామ రూరల్: సమాజ హితులు పాత్రికేయులని.. వారిని గౌరవించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ పోకల జమున అన్నారు. శనివారం వాసవీ వనితా గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు భాణాపురంలోని ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు మాదం శెట్టి వరునిధి, విస్తరణ అధికారి గింగిశెట్టి ప్రమోద్‌కుమార్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పల్లా నాయకత్వాన్ని స్వాగతిస్తున్నాం..

బచ్చన్నపేట : పట్టాభద్రుల ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి నాయకత్వాన్ని జనగామ నియోజకవర్గానికి స్వాగతిస్తున్నామని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం పలువురు మండల నాయకులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి, సర్పంచ్‌లు ఉన్నారు.

చంద్రబాబు అరెస్టు కక్షసాధింపునకు నిదర్శనం

జనగామ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా అరెస్టు చేయడం ఏపీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యకు నిదర్శనమని టీడీపీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

రఘునాథపల్లి: నిడిగొండకు చెందిన గీత కార్మికుడు మల్కపురం అంజయ్య (60) ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుంచి పడి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య సరోజన, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు.

ప్రజాసేవ చేసేందుకే రాజకీయల్లోకి వచ్చా..

స్టేషన్‌ఘన్‌పూర్: నిస్వార్థంగా ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని ప్రొఫెసర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె దయాకర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేయూ ప్రొఫెసర్‌గా, ఏపీ రాష్ట్ర కాలుష్యమండలి సభ్యులుగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ కెమిస్ట్రీ చైర్ పర్సన్‌గా, తెలంగాణ దళిత మేధావుల సంఘం అధ్యక్షుడిగా, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసినట్లు తెలిపారు. పార్టీ అవకాశం ఇచ్చి ప్రజలు ఆశీర్వదిస్తే నిజాయితీతో నిస్వార్థంగా పనిచేస్తానని, నిరుపేదల అభ్యున్నతికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అడ్వకేట్ తిమోతి ఉన్నారు.

బస్టాండ్ స్థలంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న పాత బస్టాండ్ స్థలం ఆక్రమణకు గురి కాకుండా ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశం ఆదేశాల మేరకు అధికారి పట్టపూరి నాగేశ్వర్ స్థానిక ప్రజాప్రతినిధులు, సీపీఎం నాయకులతో కలిసి హెచ్చరిక బోర్డులను శనివారం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, స్రవంతి మొగిళి, సీపీఎం మండల కార్యదర్శి సోమయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి నజీర్, ఎల్లయ్య, వార్డు సభ్య ఉన్నారు.